ప్రజాశక్తి

మంగళవారం 3 జూన్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మలి విడత సమీకరణకు వేగంగా అడుగులు

- 24 వేల ఎకరాలకు చెందిన రైతులు సానుకూలం
- రాజధాని విస్తరణపై మంత్రి నారాయణ ప్రకటన
- విమానాశ్రయంకు స్థలం ఎంపికపై సందిగ్ధం

సమావేశంలో సిఎం చంద్రబాబు, మంత్రి నారాయణ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధాని విస్తరణలో భాగంగా మలివిడత భూ సమీకరణకు ప్రభుత్వం వేగంగా అడుగులేస్తోంది. ఈ అంశంపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తొలిసారిగా స్పందించారు. రెండో విడత భూ సమీకరణకు 44 వేల ఎకరాలకు ప్రతిపాదనలు చేయగా ఇప్పటి వరకు 24 వేల ఎకరాలకు చెందిన రైతులు సానుకూలంగా ఉన్నట్టు ఆయన అంచనా వేశారు. మలివిడత భూ సమీకరణకు ఏర్పాట్లు చేయాలని సచివాలయంలో సోమవారం జరిగిన సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి సిఎం చంద్రబాబు అధ్యక్షత వహించారు. పెట్టుబడులు రావాలంటే 5 వేల ఎకరాల్లో విమానాశ్రయం అవసరమని మంత్రి నారాయణ తెలిపారు. స్మార్టు ఇండస్ట్రీస్, అంతర్జాతీయ క్రీడా నగరానికి ప్రస్తుతం ఉన్న 34 వేల ఎకరాలు సరిపోదన్నారు. రాబోయే కాలంలో ఈ మూడు ప్రాజెక్టులకు ప్రజాభిప్రాయ సేకరణతో భూ సమీకరణ చేస్తామన్నారు. ఇప్పటి వరకు 24 వేల ఎకరాలకు చెందిన రైతులు అంగీకంచారన్నారు. అయితే రాజధాని అమరావతిలో 2015లో చేసిన భూ సమీకరణ పరిధి 217 చదరపు కిలో మీటర్ల వరకే ఉన్నాయి. నిబంధనల పరిధిని పెంచేందుకు త్వరలో అసెంబ్లీలో సిఆర్‌డిఎ నిబంధనలను సవరించాలని అథారిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అంతేగాకుండా రాజధానిలో రైతులకు ఇచ్చిన సదుపాయాలే మలివిడత భూ సమీకరణలో రైతులకు కూడా ఇవ్వాలని దాదాపు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మలివిడత భూ సమీకరణలపై గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని దాదాపు నాలుగు మండలాల్లోని 20 గ్రామాల్లో భూ సమీకరణకు సన్నాహాలు ఇప్పటికే జరుగుతున్నాయి.

తుళ్లూరు మండలంలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, అమరావతి మండలంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గ్రామ సభలు నిర్వహించి రైతులను మానసికంగా సిద్ధం చేశారు. కొంత మంది వ్యతిరేకించారు. రాజధానికి సమీపంలో ఉన్న మండలాల్లో రోడ్డు పక్కన భూములకు అధిక ధరలు ఉండటం, లోపల భూములకు తక్కువ ధరలు ఉండటం వల్ల ఇద్దరికీ ఒకే ప్యాకేజి ఎలా అని పలువురు రైతులు మథనపడుతున్నారు. తమకు కూడా 29 గ్రామాల పరిధిలోనే రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలని, కౌలు తక్షణం రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డమానులో ప్రధాన రైల్వే స్టేషన్ ఏర్పాటవుతుందని చెబుతున్నారు. రైల్వే లైను కోసమే భూ సమీకరణ గ్రామసభకు ఇటీవల ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ గ్రామసభ నిర్వహించారు. అయితే 10 ఏళ్ల క్రితం 29 గ్రామాల నుంచి 30 వేల మంది రైతుల నుంచి తీసుకున్న భూములకు ఇంత వరకు అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇవ్వలేదని ముందు వారి సంగతి చూడండి అనే వాదన కూడా తెరపైకి వచ్చింది.

అయితే రాజధాని విస్తరణలో భాగంగా మలివిడత 44 వేల ఎకరాల భూమి సమీకరణపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఆచితూచి వ్యవహరిస్తూ 2లో

పెదనందిపాడు తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

'నల్లబర్లీ'ని కొనుగోలు చేయాల్సిందే

- పొగాకు రైతుల ధర్నాలో వి.కృష్ణయ్య
- పెదనందిపాడు తహాశీల్దార్ కార్యాలయం ఎదుట బైటాయింపు - వినతి

వార్త మెయిన్‌లో

తహాశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు, నాయకులు

అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

త్వరలో రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీ

- 2500 మందికి ఇచ్చే ఏర్పాట్ల మంత్రి లోకేష్ ఆదేశం
- మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవకర్గంలో రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీకి త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి సోమవారం సాయంత్రం సీమక్షించారు. నియోజకవర్గంలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న సుమారు 3 వేల మందికి మొదటి విడతగా శాశ్వత పట్టాలు అందజేశామని, రెండో విడతలో 2,500 ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తామని చెప్పారు. రైల్వే, కాలువ, అటవీ, దేవాదాయ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను తర్వితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మంగళగిరిలో యూ1, ఐ2 జోన్లు, భవన నిర్మాణ అనుమతులు సిఆర్‌డిఎ నుండి ఎమ్‌టిఎంసికి బదిలీ చేసే అంశంపైనా చర్చించారు. భూగర్భ డ్రెయినేజీ, స్టోమ్ వాటర్ డ్రెయిన్స్, తాగునీరు, అండర్ గ్రౌండ్ గ్యాస్, పవర్ 2లో

ఊరించి మందగించిన నైరుతీ

పెరిగిన ఉష్ణోగ్రతలు, వేడిగాలులు - పునరాలోచనలో రైతులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వారం రోజుల ముందే నైరుతీ రుతుపవనాలు వచ్చాయని వాతావరణ శాఖ ప్రకటనలతో వచ్చిన ఆహ్లాదం, సంతోషం రెండు రోజుల్లోనే ఆవిరయ్యాయి. శుక్రవారం వరకు వర్షాలు కురవగా శనివారం నుంచి వాతావరణంలో మళ్లీ మార్పులొస్తున్నాయి. రోహిణీ కార్తె ప్రభావం ఉండదని భావించిన వాతావరణ నిపుణుల అంచనాలను తలకిందులు చేస్తూ సోమవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వేడిగాలులు ప్రారంభమయ్యాయి. రోహిణీ కార్తె ఈనెల 7 వరకు ఉంది. అయితే రోహిణీ కార్తె ప్రారంభం ముందేవర్షాలు ప్రారంభం కావడం, రుతు పవనాలు ముందుగా రావడంతో పాటు బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిశాయి. శని, ఆదివారాల్లో 40 డిగ్రీల లోపు ఉన్న ఉష్ణోగ్రతలు సోమవారం ఉక్కసారిగా 42 డిగ్రీల వరకు నమోదయ్యాయి. క్రమంగా ప్రజలకు రోహిణీ ప్రభావం కన్పిస్తోంది.

ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మేనెలలో అత్యధిక వర్షపాతం నమోదుతో వాతావరణం చల్లబడ్డట్టేనని ప్రజలంతా భావించారు. మేలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఏటా సగటు వర్షపాతం 62.2 మిల్లీ మీటర్లలోపు ఉంటుందని అధికారుల అంచనా. ఈ ఏడాది అనూహ్యంగా అధిక వర్షాలు కురిశాయి. మే నెలలో 222.7 మిల్లీ

2లో

నేడు తెనాలికి వైఎస్ జగన్ రాక

ప్రజాశక్తి - తెనాలి : వైసిపి అధినేత, మాజీ సిఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం తెనాలి రానున్నారు. ఇటీవల ఓ కేసులో నిందితులపై పోలీసులు బహిరంగంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆయన వస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి నందివెలుగు మీదుగా తెనాలి విఎస్ఆర్ కళాశాల పక్క రోడ్డు లోంచి లింగారావు సెంటర్‌కు జగన్ వస్తారు. దాడి బాధితుల్లో ఒకరైన చేబ్రోలు జాన్ విక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని వైసిపి నాయకులు తెలిపారు.

రైతు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తహాశీల్దార్ కార్యాలయాల వద్ద సంఘాల ధర్నా - అధికారులకు వినతులు

దుగ్గిరాలలో వినతిపత్రం ఇస్తున్న రైతులు, నాయకులు

5లో

మాచర్ల మున్సిపల్ చైర్మన్‌గా మదార్‌సాహెబ్

వైస్ చైర్మన్‌గా యర్రాకుల సిద్దమ్మ

4లో

క్యాంటిన్‌లో భోజనం చేస్తున్న మేయర్, కమిషనర్

అన్న క్యాంటిన్‌ను పరిశీలించిన మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

అన్నక్యాంటీన్లలో అందించే ఆహారం నాణ్యతతో, రుచిగా రూ.5కే అందించడం పట్ల ఆహారం తీసుకునే పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం చుట్టగుంట సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి, వారితో కలిసి భోజనం చేసి, మౌలిక వసతుల కల్పనపై సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. క్యాంటిన్లకు వచ్చే వారి సంఖ్యకు తగిన విధంగా ఇండెంట్ తెచ్చుకోవాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, మీరావలి, చిష్టి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్‌లో ప్రజలు వస్తున్న ఆర్జీల శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్‌కు 23 ఫిర్యాలు వచ్చాయన్నారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలోగ్రీవెన్స్ నిర్వహించి, ప్రజల నుండి నేరుగా 41 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిష నర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్ఈ, సిపి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా బక్రీద్ జరుపుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో బక్రీద్ పండుగ సహద్భావ వాతావరణంలో జరుపుకోవాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. ఈనెల 7న జరగబోయే బక్రీద్ పండుగ నిర్వహణపై సోమవారం జిఎంసి సమావేశ ఓమందిరంలో ముస్లిం, హిందూ మత పెద్దలు, గోసంరక్షణ సమితి సభ్యులు, పశు సంవర్ధక శాఖ, జిఎంసి ప్రజారోగ్య విభాగం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి మతవిశ్వాసాలను గౌరవిస్తూ బక్రిద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకుందామని చెప్పారు. హిందూ ముస్లింల ఐక్యతకు గుంటూరు నగరం ఆదర్శంగా ఉంటుందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ అనధికార జంతువధ నిషేదమని, నగర పాలక సంస్థ ఏర్పాటు చేసే తాత్కాలిక జంతు వధశాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డి.ఎ.హెచ్.ఓ కే.వి సత్యనారాయణ, డి.డి యం.రత్నజ్యోతి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, వి.ఎ.యస్ డాక్టర్ యం.వెంకటేశ్వర రావు, ఎస్ఎస్ లు గోసరక్షణ సమితి సభ్యులు, హిందూ, ముస్లిం మత పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

మలి విడత సమీకరణకు వేగంగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చింది. సోమవారం ఏకంగా సిఆర్‌డిఎ సమావేశంలో కీలక ప్రకటన చేశారు. దీంతో మలివిడత భూ సమీకరణపై కొంత స్పష్టత వచ్చిందని రైతులు చెబుతున్నారు. అయితే అంతర్జాతీయ విమానాశ్రయానికి 4,500 ఎకరాలు, వ్యాపార కార్యకలాపాలకు 2500 ఎకరాలు, రైల్వే లైను, ఇతర నిర్మాణాలకు మరో 3500 ఎకరాలు అవసరం అని మంత్రి నారాయణ గతంలో అంచనా వేశారు. కానీ ఇప్పుడు మళ్లీ 44 వేల ఎకరాల సమీకరణ వైపు మొగ్గుచూపుతున్నట్టు తాజా వ్యాఖ్యలను బట్టి తెలుస్తోంది. అయితే విమానాశ్రయం ఎక్కడ ఏర్పాటు చేస్తారన్నదీ ఇంకా స్పష్టత రాలేదని అధికారులు అంటున్నారు. ఇప్పటి వరకు రావెల, నంబూరు, తాడికొండ, పేరేచర్ల తదితర ప్రాంతాలను విమానాశ్రయానికి ఎంపిక చేసినట్టు ప్రచారం జరిగినా ఇంత వరకు స్థలం మాత్రం ఎక్కడ అనేది నిర్ణయించలేదు.

పోలీస్‌చర్యపై న్యాయ విచారణ చేయాలి

సబ్‌కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన ఐఎల్ఎ నాయకులు

ప్రజాశక్తి తెనాలి

చట్టాన్ని ఉల్లంఘించి విచక్షణారహితంగా ప్రవర్తించిన పోలీసు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఘటనపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయాలని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్(ఐఎల్ఎ) రాష్ట్ర అధ్యక్షులు జి శాంత కుమార్ డిమాండ్ చేశారు. తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్ ద్వారా వివరాలు సేకరించిన ఐఎల్ఎ బృందం సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూ టౌన్ సిఐ రాముల నాయక్, త్రీ టౌన్ సిఐ ఎస్ రమేష్ బాబు ఈనెల 25న దళిత, మైనారిటీ యువకులపై అత్యంత పాసవికంగా నడిరోడ్డు పై దాడి చేశారని, ఇది మానవహక్కుల ఉల్లంఘనేనని, దీనిపై తక్షణమే ప్రభుత్వం జ్యూడిషియల్ ఎంక్వైరీ కి ఆదేశించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రత్యేక కార్యాచరణ ద్వారా బాధితులకు అండగా ఉద్యమిస్తామన్నారు. దళిత నాయకులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో రౌడీలను, గంజాయి విక్రయాలను పెంచి పోషించింది పోలీసు లేనని ఆరోపించారు. పట్టణంలో 170 మంది రౌడీ షీటర్లు ఉన్నారంటే నేరాలను అరికట్టడంలో పోలీసుల వైఫల్యం స్పష్టమవుతుందన్నారు. దానిని కప్పిపుచ్చుకునేందుకు దళితులు, మైనారిటీలపై విచక్షణారహితంగా పోలీసులు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్ మాట్లాడుతూ దళిత యువకులపై పోలీసుల దాష్టికాన్ని రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల సంఘాలు, దళిత సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించేందుకు ఐఎల్ఏ బృందం విచ్చేసి నట్లు చెప్పారు. పోలీసుల చర్యలు ఖండిస్తూ, ఘటనపై జ్యుడీషియల్ ఎంక్వైరీ కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో తెనాలి జేఏసీ అధ్యక్షులు బొనిగల ప్రదీప్, తెనాలి నియోజకవర్గం ఇన్చార్జి కారుమంచి సునీల్ సందీప్, జలద మోజస్, న్యాయవాదులు గుంటి సురేష్ బాబు, గుమ్మడి రవిరాజు, కంచర్ల కోటేశ్వరరావు, కనపర్తి కుటుంబరావు, పెనుమాక మధు పాల్గొన్నారు.

బట్టీ నిర్వాహకుని ఆత్మహత్యలో పోలీసుల ప్రమేయం లేదు

ఆరోపణలకు డిఎస్‌పి ఖండన

ప్రజాశక్తి తెనాలి

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి జనార్ధన రావు

బంగారం అపహరణ కేసులో బంగారాన్ని కరిగించే బట్టీ వ్యాపారి సిద్దేష్ (37) ఆత్మహత్యలో పోలీసుల పాత్ర ఉందంటూ వచ్చిన ఆరోపణలలో వాస్తవం లేదని డిఎస్పి బి జనార్ధన రావు చెప్పారు. స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ మల్లికార్జునరావు అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో, వివిధ సోషల్ మీడియా, పలు పత్రికలలో భట్టీ వ్యాపారి ఆత్మహత్య వెనుక పోలీసుల వేధింపులు కారణమంటూ వచ్చిన వార్తలను ఖండించారు. ఏదైనా దొంగతనం కేసుకు సంబంధించి నిందితులను, అనుమానితులను విచారించటం పోలీసుల విధి అని, అదే క్రమంలో ఎం ఎ జ్యువెలర్స్ అధినేత రమేష్ తన షాపులో స్టాక్ మేనేజర్ గా పని చేస్తున్న అనిల్ కుమార్ జైన్ అతనిని మోసం చేసినట్లు, బంగారాన్ని అపహరించినట్లు ఫిర్యాదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో అనిల్ కుమార్ ను విచారించి కొంత బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని, అలాగే మరికొందరు పై వచ్చిన సమాచారం లో భాగంగా సిద్దేష్ను కూడా అదుపులోకి తీసుకొని ప్రశ్నించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ముద్దాయి అనిల్ కుమార్ జైన్ తనకు 100 గ్రాముల బంగారాన్ని విక్రయించినట్లు వ్యాపారుల సమక్షంలో ఒప్పుకున్నాడని తెలిపారు. దీనిపై మరుసటి రోజు మాట్లాడదామంటూ వ్యాపారులు వెళ్లిపోయారని, సిద్దేష్ ను కూడా పంపించి వేసినట్లు చెప్పారు. అతను స్టేటస్ లో పొందుపరచిన వివరాలు అతని మానసిక ఆందోళన తెలియజేస్తున్నాయని, అంతేగాని పోలీసులపై అతను ఎలాంటి ఆరోపణలు చేయలేదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా సిద్దేష్ ఆత్మహత్యకు ముందు అతని ఫోన్ స్టేటస్ లో ఎంతో నిజాయితీగా బతుకుతున్నప్పటికీ స్టేషన్ కి పిలిపించడం, తనపై నిందారోపణలు రావడం బాదం కలిగించిందని స్పష్టం చేయడం పోలీసుల పై ఆరోపణలకు ఊతమిచ్చింది. సమావేశంలో సిఐ మల్లికార్జున రావు, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు అభినందన

ప్రజాశక్తి తెనాలి

రాష్ట్ర మాజీ మంత్రి, సమర్ధవంతమైన నాయకుడు, మొట్టమొదటి సారిగా మాదిగ సామాజిక వర్గం నుంచి ఎస్సీ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌ను పట్టణానికి చెందిన అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆళ్ళమూడి ప్రభాకరరావు అభినందించారు. తుమ్మలపల్లి కళా క్షేత్రం లో సోమవారం జరిగిన మీటింగ్ పాల్గొని ఆయనను అభినందించిన వారిలో పలువురు యాక్ట్ సభ్యులు ఉన్నారు.

ఊరించి మందగించిన నైరుతీ

(మొదటి పేజీ తరువాయి)

స్థాయి వర్షపాతం నమోదైంది. మే నెలలో ఇంత వర్షపాతం నమోదు కావడం దాదాపు 1990 తరువాత ఇదే ప్రథమం అని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే నైరుతి రుతు పవనాలు జిల్లాను పకలకరించాయని భావించారు. కానీ రెండు రోజుల్లోనే అంచనాలకు భిన్నంగా వాతావరణంలో మార్పు వచ్చింది. మళ్లీ ఎండలు పెరిగాయి. వేడిగాలులు వీస్తున్నాయి. ఖరీఫ్‌కు ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకుంటున్న రైతులు పునరాలోచనలో పడ్డారు. భారీగా వర్షాలు కురిసి నేలలోకి ఆరు 12 అంగుళాల పరిధిలో పూర్తిస్థాయి తేమ ఉంటేనే విత్తనాలు చల్లుతామని రైతులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే మే నెలలో కురిసిన వర్షాలతో తొలకరి పంటల సాగుకు అవకాశం ఉన్నా మళ్లీ ఎండలు పెరగడంతో రైతులు వెనుకంజ వేస్తున్నారు. ప్రధానంగా పిల్లిపెసర, పచ్చిరొట్ట పంటల సాగుకు సమాయత్తం అవుతున్నారని అధికారులు తెలిపారు. భూసారాన్ని పెంచేందుకు జిప్పం, జీలుగ, పిల్లిపెసర వేయవచ్చునని అధికారులు చెబుతున్నారు.

త్వరలో రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులపై చర్చించిన మంత్రి ఆగస్టు నాటికి ఆయా ప్రాజెక్టుల డీపీఆర్‌లను పూర్తిచేసి అన్ని పనులు ఒకేసారి ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిధుల సమీకరణపై అధికారులు మంత్రికి వివరించారు. మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలపై చర్చించారు. డిజైన్స్ ను పకడ్బందీగా తయారుచేయాలని మంత్రి చెప్పారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద 37 వేల దరఖాస్తులు వచ్చాయని అధికారులు వివరించగా లబ్ధిదారులకు అవసరమైన రుణ సదుపాయం కోసం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. నిత్యం రద్దీగా ఉండే మంగళగిరి-తెనాలి-నారాకోడూరు మధ్య రోడ్డు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. జులై 15 నాటికి డీపీఆర్ సిద్ధం అవుతుందని, ఈ ఏడాది నవంబర్ లో పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు చెప్పారు. చినకాకాని ఐటీ పార్క్, మోడల్ స్కూల్‌గా నిడమర్రు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి, మంగళగిరిలో వీవర్స్‌శాల, పార్కుల అభివృద్ధి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అంశాలతో పాటు పెనుమాక, మంగళగిరి, దుగ్గిరాలలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్మాణం, నియోజకవర్గ వ్యాప్తంగా కమ్యూనిటీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాల నిర్మాణంపైనా సమావేశంలో చర్చించారు. సమావేశంలో సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు, గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జిఛార్జ్ కలెక్టర్ భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, ఎమ్‌టిఎంసి కమిషనర్ అలీంబాష, ఏడీసీఎల్ సీఈ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) :: TENALI
E.P. NO. 52/ 2024 IN O.S. NO. 1294 / 2019

Between :
Reddycharla Srinivasa Raju ...D.Hr.
And
Chayanam Venkateswarlu .... J. Dr.

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నంబరు ఇ.పి. బాపతు డి.హెచ్.ఆర్. బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువన పేర్కొనబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.18-06-2025వ తేదీన ఉదయం గం.10.30 ని॥ లకు పై శ్రీ కోర్టు వారి ఆవరణ నందు బహిరంగ వేలము చేయబడును. ఆసక్తి గలవారు వేలము నందు పాల్గొనవచ్చును. వేలము షరతులు, వేలము సమయము నందు తెలియపరచబడును.

వేలము చేయు ఆస్తి వివరము

Guntur District-Tenali Revenue Division, Tenali Municipal Town, Survey No. 529/3, 8th ward, 10th Block with an extent of Ac.0-23 cents and it is being bounded by:
East : Property sold by Returi Vasundhara Devi South : Property of Putta Manemma
West : Property of P. Venkateswara Rao
North : Municipal Bazar
Within these boundaries an extent of 89.4 sq. yds with Door No. 1-38-50/1, R.C.C. Daba house in 546 sq. fts with ground floor with all the appurtences.

నోట్ : సదరు పై తెల్పిన ఆస్తిని జెడి. ఆర్. గుంటూరు డిస్ట్రిక్ట్ సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, తెనాలి వారికి రిజిష్టర్డ్ మార్టిగేజు చేసిన దరిమిలా వారి పేర రిజిష్టర్డు డాక్యుమెంటు నెం. 4313/2017 యస్.ఆర్.ఓ., తెనాలి తేది 01-11-2017కు గల బాకీకి లోబడి వేలం పాటలో పాల్గొనవలెను.

D.H.R. Value :Rs. 20,00,000/-
Ameena Value : Rs.25,00,000/-
Market Value : Rs.25,00,000/-
Further hearing Date : 25-06-2025
Tenali,
Dt. .05.2025.

దిండు శ్రీనివాస్, బి.కాం., బి.ఎల్.,
డి. హెచ్.ఆర్. తరుపున న్యాయవాది.
తెనాలి. సెల్ నెం : 9849229704.

పబ్లిక్ నోటీసు

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, పెదకాకాని గ్రామ డోర్ నెం.4-155/బి రు కాపురస్తులు కాజ కోటేశ్వరరావు గారి కుమారుడు కాజ అంకబాబు గారికి గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, పెదకాకాని గ్రామ డి.నెం. 559/2 రు బాపతు చ.గ. 46-1/4 లు మరియు డిటో గ్రామ డి.నెం. 559/2 రు బాపతు చ.గ. 97 లు వెరశి చ.గ. 143-1/4 లు స్థలము హక్కు కలిగియున్నది. సదరు స్థలమును వారు అమ్మజూపగా మా క్లైంట్ కొనుగోలు చేయుటకు సిద్ధపడినందున పై తెలిపిన ఆస్తిపై ఏమైనా అభ్యంతరములు వున్న యెడల ది.16-06-2025వ తేదీ లోపుగా మీ యొక్క అభ్యంతరములు మాకు తెలియపరచగలరు.

ఇట్లు
పి.శ్రీనివాసరెడ్డి అడ్వకేట్
ఫ్లాట్ నెం. 101, అన్నపరెడ్డి టవర్స్, ఆంజనేయపేట
'0' వ లైను, కొరిటెపాడు, గుంటూరు.
సెల్ నెం. **9573234960**

నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఎ.యస్. నెం.159/2024

బిట్వీన్
Kolakaluri Jyothi ... అప్పిలెంట్ / 1వ ప్రతివాది
ఎదిరి
Cherukuri S.V.S. Subba Lakshmi
and others .... రెస్పాండెంట్స్

To,
R5 : Kasukurthi Jones @ Athota Jones, W/o Vandanam Nilson Kamala Kumar, D.No. 4-15-49/1, 6th Lane, Opp. Rama Building, Bharatpet, Guntur.
R6 : Nannepaga Kamala, W/o Yesu Prasad, M.D. Food Corporation, 1st Lane, Postal Colony, Guntur.

పై నెంబరు అప్పీలులో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 16-6-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు అప్పీలును మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 16-6-2025

పి. భూషణం,
అప్పిలెంట్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 9849575998.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇన్చార్జి కలెక్టర్ రజిత్ భార్గవ్

యోగ శిక్షణ కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రీలక్ష్మి నసింహస్వామి దేవస్థానం వద్ద మంగళవారం నిర్వహించనున్న ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమం ఏర్పాట్లను సోమవారం సాయంత్రం జిల్లా ఇంచార్జి కలెక్టర్ రజిత భార్గవ్, జాయింట్ కలెక్టర్ సంజనా సింహ పరిశీలించారు. ఆయన వెంట ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ కంఠమనేని శకుంతల, మంగళగిరి పట్టణ సీఐ డి వినోద్ కుమార్,మంగళగిరి తహశీల్దార్ రాఘవేంద్ర దినేష్ కుమార్, పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్, మంగళగిరి పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పేరం ఏడుకొండలు ఉన్నారు.

ఆలయానికి భారీగేట్లు విరాళం

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని శివాలయంలో ఉత్సవాలు జరిగేటప్పుడు ఉండే భక్తుల రద్దీ నశ్య తోపులాటలు జరగకూడదని పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం ఇర్లపాడు గ్రామానికి చెందిన ఆరుమళ్ళ వెంకటరావు అనూష దంపతులు జింక్ పైపులతో చేసిన 25 భారీ గేట్లు సోమవారం ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీల ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా లీలా కుమార్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళం సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

మధ్యాహ్న భోజనానికి ఇకపై సన్న బియ్యం

ప్రజాశక్తి - చేబ్రోలు

డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం శిక్షణ, పోటీలను మండల పరిషత్ కార్యాలయ ఏవో ఎ.ఉమాదేవి పరిశీలించారు . సోమవారం కుక్ కం హెల్పర్ వన్డే ట్రైనింగ్ ప్రోగ్రామ్ , కుకింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగిందని విద్యాశాఖ అధికారి టు ఆర్ సుబ్బారావు తెలిపారు. పాఠశాలలు పున్ణ ప్రారంభమయ్యే జూన్ నుండి ప్రతి పాఠశాలకు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు సన్నా బియ్యం అందిస్తున్నామని ఆయన తెలిపారు.ఇకపై మెను ప్రకారం ప్రతిరోజూ పిల్లలకు నాణ్యత, పరిమాణ ఆహారం రెండూ నిబంధనల ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని సిద్ధం చేయడంలో అన్ని ఆహార పదార్థాలను ఉపయో గించుకోవాలని, రోజూ పిల్లలకు పోషకమైన ఆహారాన్ని ఇవ్వాలి అన్నారు. మండల పరిషత్ ఏవో ఎ ఉమాదేవి , పొన్నూరు విద్యాశాఖ అధికారి 1 చాలపతిరావు, విద్యాశాఖ అధికారి 2 విజయభస్కర్ కార్యక్రమంలో పాల్గొని వంటల పోటీలు విజేతలకు బహుమతులు అందించారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల పరిధిలోని వడ్డమాను గ్రామ శివారులో జూదం ఆడుతున్న ఏడుగురిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి రూ 36 వేలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ అంజయ్య తెలిపారు.

ఉచిత మెడికల్ క్యాంపునకు విశేష స్పందన

వైద్యులతో మాట్లాడుతున్న మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాశక్తి - తాడేపల్లి

పెనుమాక గ్రామ మాజీ సర్పంచ్ కళ్ళం పానకాల రెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా సోమవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పెనుమాకలో కళ్ళం రాజశేఖర్ రెడ్డి,ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వారి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ముందుగా ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఏపీ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ క్యాంపులో సుమారు 150 మందికి బి.పి, షుగర్,గుండె ఎముకలు, కీళ్ళ నొప్పులకు సంబంధించిన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు తెలుగు రైతు గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పది సంవత్సరాలు పాటు పెనమక పంచాయతీలో స్వచ్ఛమైన పరిపాలన పానకాల రెడ్డి నిలిచారని కొనియాడారు. ప్రజల మనిషిగా చివరి శ్వాస వరకు జీవించారని నివాళులర్పించారు. కార్యక్రమంలో కళ్ళం రాజ శేఖర్ రెడ్డి,తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు శివసాంబి రెడ్డి టీడీపీ తాడేపల్లి పట్టణ మాజీ అధ్యక్షులు జంగాల సాంబశివరావు, టీడీపీ తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, పఠాన్ జానీ ఖాన్,ఏపీ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జొన్న శివశంకర్ రావు, సిపిఎం నాయకులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, ఆకుల ఉమా మహేశ్వర రావు, ఆలూరి యుగంధర్,కళ్ళం వేణుగోపాలరెడ్డి,భీమవరపు సురేంద్ర రెడ్డి,కొల్లి సురేష్, కళ్ళం గోవింద రెడ్డి,కళ్ళం చేతన్ రెడ్డి,బొబ్బా రవితేజ, ప్రసన్న,అక్బర్, నరేష్, అయూబ్, ఉయ్యూరు శ్రీనుబాబు,డాక్టర్ ప్రసాద్ రెడ్డి, డాక్టర్ దీప్తి,డాక్టర్ చేతన్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ కిందపడి యువకుడు మృతి

ప్రజాశక్తి - కొల్లిపర

ట్రాక్టర్ ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన ఘటన కొల్లిపర మండలం కొత్త బొమ్మువానిపాలెం ఇసుకరీచ్ వద్ద నెలకొంది పోలీసుల కథనం ప్రకారం రేపల్లె మండలం గుడ్డికాయ లంక గ్రామానికి చెందిన మోహన్ ట్రాక్టర్ తో ఇసుక కోసం పులి జగదీష్ అనే యువకుడితో కలసి కొత్త బొమ్మువానిపాలెం ఇసుక రీచ్‌కి వస్తుందో ట్రాక్టర్ బోల్తా పడటంతో ట్రాక్టర్ కిందపడి పులి జగదీష్ (13) అనే యువకుడు చనిపోగా ఎస్సై కోటేశ్వరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మతి చెందిన జగదీష్ మతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

ప్రమాదానికి గురైన ట్రాక్టర్

రాజమండ్రి సెంట్రల్ జైలుకు రౌడీ షీటర్ పోతినేని గోపి

ప్రజాశక్తి - చేబ్రోలు

వేజెండ్ల గ్రామానికి చెందిన పోతినేని గోపి అనే రౌడీ షీటర్ గుంటూరు జిల్లాలో అనేక నేరాలకు పాల్పడిన నేరస్తుడు అని పి డి యాక్ట్ క్రింద గుంటూరు జిల్లా సబ్ జైలు నుండి రాజమండ్రి సెంట్రల్ జైలుకి తరలించారని ఎస్సై డి.వెంకట కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అనేక పోలీస్ స్టేషన్‌లలో ఆయనపై పలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. పోతినేని గోపి పై కొత్తపేట పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీట్, చేబ్రోలు పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్ కూడా ఉందని తెలిపారు. ఈ క్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్‌కి పరిస్థితిని వివరించి వారి నుండి పీడీ యాక్ట్ ఆర్డర్స్ పొంది, గత నెలఖరులో పోతినేని గోపి అనే నేరస్తుడిని గుంటూరు జిల్లా సబ్ జైలు నుండి రాజమండ్రి సెంట్రల్ జైలుకి తరలించారని సోమవారం ప్రెస్ నోట్ ద్వారా తెలిపారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, దందాలకు పాల్పడుతున్న పోతినేని గోపి తండ్రి పాములును గుంటూరు జిల్లా ఎస్పి సతీష్ కుమార్, ఐపిఎస్ అద్వర్యంలో, తెనాలి డిఎస్పి బి.జనార్దన్ రావు పర్యవేక్షణలో పొన్నూరు రూరల్ సిఐ వై. కోటేశ్వర రావు మరియు చేబ్రోలు ఎస్ఐ డి.వెంకట కష్ణ నేరస్తుడిపై పలు పోలీస్ స్టేషన్ లో ఉన్న కేసులు వివరాలు సేకరించడం జరిగిందని తెలిపారు. రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు.

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక 15 వార్డులో నివాసం ఉంటున్న వృద్ధురాలు కొమర మల్లేశ్వరి ఇంట్లో ఉండగా తలుపు తీసుకొని ఇంట్లోకి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తి మెడలోని గొలుసు లాక్కుని వెళ్లిపోయాడు. సోమవారం ఈ సంఘటనపై బాధితురాలు మాట్లాడుతూ ఏడున్నర గంటల సమయంలో తాను ఇంట్లో అన్నం తినేందుకు అన్నం పెట్టుకుంటున్నానని మెస్ గడి తీసుకొని లోపలికి వచ్చిన యువకుడు వెనుకగా వచ్చి మెడలో ఉన్న గొలుసును తీసుకున్నాడని తెలిపారు. తాను వెనక్కి తిరిగి చూసి దొంగ దొంగ అని అరుస్తుండగా గబ గబా వెళ్ళిపోయాడని తాను అతను వెనకే అరుస్తూ ఇంటి బయటకు వచ్చాననీ, అంతలో మోటార్ సైకిల్ ఎక్కి వెళ్లిపోయాడని తెలిపింది. తాను ఇంట్లో ఒంటరిగానే ఉంటున్నానని అన్నం తిన్న తర్వాత తలుపులకు తాళాలు వేయవచ్చులే అని గడి పెట్టి తాళం వేయలేదని చెప్పారు. సాయంత్రం ఏడు గంటల సమయం ఆ ప్రాంతం అంతా రద్దీగా ఉండే సమయం ఇళ్ళ ముందు అరుగుల మీద మహిళలు కూర్చుని ఉన్న సమయంలో

బాధితురాలు కొమర మల్లేశ్వరి

అగంతకుడు ఈ చర్యకు పాల్పడటం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ సిఐ ప్రభాకర్ ఎస్ఐ సంధ్యారాణి సంఘటనా స్థలానికి వచ్చి సంఘటన వివరాలు తెలుసుకొని సమీప ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపనున్నట్లు తెలిపారు.

ఉపాధి హామీ కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి దుగ్గిరాల : ఆరు వారాలుగా బాకీ ఉన్న ఉపాధి హామీ కూలీల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపీడీవో పి శ్రీనివాసరావుకు అర్జీనిచ్చారు. నెల రోజులు గడవకముందే పనులు నిలిపివేస్తున్నారని ప్రభుత్వం రోజుకు 300 రూపాయలు కూలి ప్రకటించినప్పటికీ ప్రతిరోజు 120 నుండి 160 రూపాయల కన్నా ఎక్కువ కూలి రావటం లేదని కూలీలు వాపోతున్నారని అర్జీలో పేర్కొన్నారు. పనులు జరిగే ప్రదేశంలో ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని పేర్కొన్నారు. ఈ విషయము ఎంపీడీవో మాట్లాడుతూ పై అధికారుల దఅష్టికి విషయం తీసుకెళ్లి వెంటనే బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి బాలరాజు వై స్టాలిన్ ఎం నాగమల్లేశ్వరరావు వై బ్రహ్మేశ్వర రావు బి అమ్మిరెడ్డి టీ శ్రీనివాసరావు వి శేషగిరి తదితరులు ఉన్నారు.

ఊహారాణిని అభినందిస్తున్న కార్యాలయ సిబ్బంది

చేబ్రోలు నూతన ఎంపీడీవోగా ఊహారాణి

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా టి.ఊహారాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. భట్టిప్రోలు మండలం డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఆమెకు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పదోన్నతి రావడం జరిగింది. జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు చేబ్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయపు పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ ఎ సి) నిర్వహిస్తున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ ఉమాదేవి నుండి ఎంపీడీవోగా టి ఊహారాణి సోమవారం పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈఓపిఆర్ అండ్ ఆర్‌డిగా విధులు నిర్వర్తిస్తున్న వారికి ప్రభుత్వం ఇటీవల డిప్యూటీ ఎంపీడీవో హెూదా కల్పించ డం జరిగింది. డిప్యూటీ ఎంపీడీవో నుండి పదోన్నతి పొందిన ఆమె ఎంపీడీవో హోదాలో చేబ్రోలు మండల ప్రజా పరిషత్‌కు భట్టిప్రోలు మండలం నుండి బదిలీపై రావడం జరిగింది. తొలి సారి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఊహారాణికి పంచాయతీ కార్యదర్శుల సంఘం తరపున మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎంజీఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న నాగబాబు

ప్రమాద బీమా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్సీ, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు, మంగళగిరి పట్టణంలోని ఆర్ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 101 మందికి ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రూ. 5.5 కోట్లలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉండేందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఈ పథకానికి నాంది పలికారని అన్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ ఎమ్మెల్సీ పిడుగు ప్రసాద్, ఏపీ ఎమ్మెస్ ఐడిసి చైర్మన్ చల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు అమ్మి శెట్టి వాసు, గాదె వెంకటేశ్వరరావు, మాజీ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి స్థానిక పార్టీ నాయకులు మునగపాటి వెంకట మారుతీ రావు, తిరుమలశెట్టి కొండలరావు, చిట్టెంఅవినాష్ పాల్గొన్నారు.

విద్యార్థులచే డ్రాయింగ్ వేయిస్తున్న అరుణకుమారి

వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు గ్రంథాలయం శాఖ అధికారి ఆధ్వర్యంలో విద్యార్థు లకు వేసవి శిక్షణ శిబిరలను ఏర్పాటు చేశారు.వారికి గ్రంథాలయ అధికారి నీతి కథలు, బోధించడం, చదివించడం వారి చేత చెప్పించడం జరిగింది అలాగే స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా పై డ్రాయింగ్ పోటీలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొత్తం విద్యార్థులు 16 మంది పాల్గొన్నారు.

ఎస్జీటీ అభ్యర్థులకు నేడు డిఎస్సీ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి - మాచర్ల

డిఎస్సీ (ఎస్‌జిటి) అభ్యర్థులకు స్థానిక క్రిష్ణవేణి జూనియర్ కాలేజి ఆవరణలో మంగళవారం ఉదయం 10గంటలకు మోడల్ పరీక్ష నిర్వహిస్తామని జనవిజ్ఞాన వేదిక (జెవివి) పల్నాడు జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధానకార్యదర్శి జెవికెఎస్ ప్రసాద్ సోమవారం తెలిపారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్, జెవివి సంఘాలు సంయుక్తంగా ఈ పరీక్షను నిర్వహిస్తున్నాయని, సీనియర్ అధ్యాపకులతో ప్రశ్నాపత్రాన్ని రూపొందించామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 9491218777, 8341151692, 7993100628 నంబర్ల ద్వారా సంప్రదించి మంగళవారం ఉదయం 9 గంటల్లోపు రూ.50 చెల్లించి నమోదు చేసుకోవాలని కోరారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ కె.శ్రీనివాసరావు

ఎస్పీ గ్రీవెన్స్‌కు 63 ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యమిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని పోలీసులను పల్నాడు జిల్లా ఎస్‌పి కె.శ్రీనివాసరావు ఆదేశించారు. నరసరావుపేటలోని పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి 63 ఫిర్యాదులను స్వీకరించారు. కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసం తదితర సమస్యలకు సంబంధించి ఫిర్యాదు వచ్చాయని, వీటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని చెప్పారు.

ఎమ్‌డియు వాహనదార్లకు మద్దతుగా ఉద్యమిస్తాం

వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడాల శివారెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎమ్‌డియు వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ ప్రక్రియను కూటమి ప్రభుత్వం నిలిపివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడాల శివారెడ్డి అన్నారు. ప్రభుత్వ చర్యతో రాష్ట్ర వ్యాప్తంగా 9260 ఎమ్‌డియు (మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్) వాహనదార్ల కుటుంబాలు వీధిని పడుతున్నాయని, దీనిపై కూటమి ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఎమ్‌డియు వాహనాలను సమకూర్చి సరుకులను ప్రజలకు అందిస్తూ వచ్చారని, బియ్యం బండి ఫలాన గ్రామం, వీధికి ఎప్పుడు వస్తుందో ముందుగానే వాలంటీర్లు సమాచారం అందించడం వల్ల రేషన్ కార్డుదారులు బియ్యం బండి వచ్చే సమయానికి అందుబాటులో ఉండి సరుకులు ఇంటి వద్దే తీసుకునే విధానం ఇతర రాష్ట్రాల ప్రశంసలూ పొందిందని చెప్పారు. ప్రజలు కూడా ఈ విధానానికి అలవాటు పడిన నేపథ్యంలో ఎమ్‌డియూ వాహనాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎమ్‌డియూ వాహనదారులకు అండగా ఉండి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రానున్న 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికలకు ముందు ప్రకటించి తీరా లక్షల మంది వాలంటీర్లను, ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే సహాయకుల ఉద్యోగాలు తొలగించారని, ఇప్పుడు ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వారి ఉపాధిని దెబ్బతిశారని విమర్శించారు. సూపర్-6 పేరిట ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు.

కౌల్దార్లకు పెట్టుబడి సాయంకోసం వినతి

ప్రజాశక్తి - యడ్లపాడు

అన్నదాత సుఖీభవ పథకం కింద కౌలురైతులకు పెట్టుబడి సహాయం కింద రూ.20 వేలు ఇవ్వాలని కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్‌కు సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయంలో ఎక్కువ భూమిని సాగు చేస్తున్న కౌలురైతులకు పెట్టుబడి సాయాన్ని వారిఖాతాల్లో మూడు విడతలుగా జమ చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా అందుకు సంబంధించిన విధివిధానాలను మాత్రం ప్రకటించలేదని అన్నారు. కనీసం అర్హులైన కౌల్దార్లను సైతం గుర్తించలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 72 లక్షల మంది భూమి కలిగిన రైతులుండగా వీరిలో 22 లక్షల మంది భూయజమానుల నుండి భూమిని తీసుకుని కౌలుకు సాగు చేసే వ్యవసాయ కూలీలని చెప్పారు. ముందుగా వీరికి పెట్టుబడి సహాయం అందించాల్సి ఉందన్నారు. కౌల్దార్లందర్నీ గ్రామసభల ద్వారా గుర్తించాలని, రైతుసేవా కేంద్రాలు, వ్యవసాయ శాఖ, విఆర్‌ఒలు ఇందుకు సమన్వయంతో పని చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో నాయకులు జి.హరిబాబు, కె.రామారావు, ఎన్.కాళిదాసు ఉన్నారు.

కలెక్టర్ ఆదేశించినా కన్నెత్తి చూడని అధికారులు

ప్రజాశక్తి- నరసరావుపేట టౌన్

పట్టణంలో గత టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మితమైన 1504 టిడ్కో ఇళ్లు ఇప్పటికీ నిరుపయోగంగా పడున్నాయి. ప్రస్తుతం 150 నుంచి 200 కుటుంబాలు మాత్రమే టిడ్కో ఇళ్లలో నివాసం ఉంటున్నారు. మిగతావి ఇప్పటికే పలు ఇళ్లు చెదలు పట్టి, పిచ్చి మొక్కలు మొలిచి నివాసానికి అనుకూలంగా లేవు. పాములు సైతం తిరుగుతున్నాయని స్థానికుల హడలెత్తిపోతున్నారు. ఈ కాలనీ కోసం నిర్మించిన తాగునీటి ట్యాంకులో నిరు సరిగా నిపండం లేదు. నీటి మోటార్ల సామార్థ్యం తక్కువగా ఉండడమే ఇందుకు కారణమని స్థానికులు చెబుతున్నారు. ట్యాంకును శుభ్రం చేయని కారణంగా వాసనొస్తోందని, పలువురు చర్మవ్యాధుల బారిన పడ్డారని కాలనీ వాసులు తెలిపారు. వారానికి ఒకసారైనా బ్లీచింగ్‌తో ట్యాంకును శుభ్రపరచాలని కోరుతున్నారు. నరసరావుపేట నుంచి చిలకలూరిపేట వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు నుంచి టిడ్కో గృహాలకు వచ్చే ప్రధాన రహదారిలో విద్యుత్ బల్బులు లేకపోవడంతో రాత్రుల్లో మందుబాబులు ఆగడాలు ఎక్కువయ్యాయి. దీనికితోడు ఇళ్ల సమీపంలో జంతు కళేబరాలను వేస్తుండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఈ సమస్యలన్నింటిపై జిల్లా కలెక్టర్‌కు గతంలో ఫిర్యాదు చేయగా పరిష్కారానికి అధికారులను ఆదేశించారని, అయినా చర్యలేమీ లేవని, ఒక్క అధికారికూడా ఇటు వచ్చి చూడలేదని స్థానికులు వాపోతున్నారు. ఇళ్లను సత్వరమే శుభ్రం చేయించి అందరికీ పట్టాలివ్వాలని కోరుతున్నారు.

వికలాంగుల వద్దకొచ్చి సమస్యలు ఉన్న కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు పట్టణంలోని 6వ వార్డు బాబాపేటకు చెందిన పుట్టుకతోనే కాళ్లూ, చేతులు లేని మండ్ల మరియమ్మ, ఎత్తు ఎదుగుదల లేని షేక్ ఇస్మాయిల్, షేక్ సుభాని సొదరులు వచ్చారు. సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వారివద్దకెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రూ.6 వేలు పింఛను వస్తోందని, ఏ పనీ చేయలేని తమకు అది సరిపోవడం లేదని, వైకల్యం అధికంగా ఉన్న దృష్ట్యా రూ.10 వేల పింఛను ఇవ్వాలని బాధితులు కోరారు. వీరిని తక్షణమే మెడికల్ బోర్డుకు సిఫార్సు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డివిజన్ అధికారి మధులత, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి పాల్గొన్నారు.

మాచర్ల మున్సిపల్ చైర్మన్‌గా మదార్‌సాహెబ్

ఎన్నిక ధ్రువపత్రాలు అందుకుంటున్న మదార్ సాహెచ్, సిద్దమ్మ

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మున్సిపల్ పూర్తిస్థాయి చైర్మన్ గా 27వ వార్డు కౌన్సిలర్ షేక్ మదార్‌సాహెబ్‌ను కౌన్సిల్ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్‌గా 10వ వార్డు కౌన్సిలర్ యర్రాకుల సిద్దమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణప్రియ రిటర్నింగ్ అధికారులుగా నిర్వహించారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌తో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం కూటమి పార్టీల నాయకులు మదార్‌సాహెబ్‌ను, యర్రాకుల సిద్దమ్మను ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి రుణం తీర్చుకుంటా : చైర్మన్

గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో భాగంగా మైనార్టీ వర్గానికి చైర్మన్ పదవి ఇస్తామనే మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి సదా రుణపడి ఉంటానని నూతన చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ చెప్పారు. పట్టణ అభివృద్ధికి అహర్నిశలూ పాటుపడతామన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన శీలం అంజయ్య, తుపాకుల మణికంఠ పూరిళ్లు విద్యుత్ తీగలుపడి దగ్ధమయ్యాయి. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.5 వేలు, నిత్యావసరాలను తహశీల్దార్ కిరణ్ కుమార్, సర్పంచి డి.కోటేశ్వరరావు సోమవారం అందజేశారు.

ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్న అధికారులు

వారంలో పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు

ప్రజాశక్తి - అచ్చంపేట

ప్రధాన రహదారిలో మురుగునీటి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా నాయకులు టి.హనుమంతరావు తెలిపారు. క్రోసూరు, వేల్పూరు పరిధిలోని నాలుగు రోడ్ల సెంటర్లో, ఆర్ అండ్ బి రోడ్డు మీద ప్రవహిస్తున్న మురికినీటి సమస్యను పరిష్కరించాలని, 200 మంది కుటుంబాలు నివసిస్తున్న ఈ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ వేల్పూరు పంచాయతీ కార్యదర్శికి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ 40 రోజులుగా వేల్పూరు, క్రోసూరు పరిధిలోని 4 రోడ్ల సెంటర్ వద్ద అమరావతి టర్నింగ్‌లో మురుగునీరు ఆర్ అండ్ బి రోడ్డు మీద ప్రవహిస్తూ ఆర్ అండ్ బి రోడ్డు మీద గుంతలుపడి ఇటు స్థానిక ప్రజానీకానికి అటు ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నా వేల్పూరు పంచాయతీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు చోద్యం చూస్తున్నారని చెప్పారు. ఈ విషయమై వేల్పూరు పంచాయతీ కార్యదర్శిని కలిసి మాట్లాడగా తాము ఆర్ అండ్ బి అధికారులు దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లామని, అయినా ఆ సమస్యను పరిష్కరించడానికి పంచాయతీ వారి దగ్గర నిధులు లేవని, 2000 నుండి రూ.4 వేల వరకు బడ్జెట్ మాత్రమే ఖర్చు పెట్టగలమని, అంతకుమించితే తామేమీ చేయలేమని, ఏదైనా ఉంటే ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడుకోండి అని అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని వివరించారు. ఈ విషయమై ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడగా రోడ్డు పైన పడ్డ గుంటలు మాత్రమే సరిచేస్తామని, నీటిని పంపించే బాధ్యత మాది కాదని చెప్పారని అన్నారు. ఈ రకంగా అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుకొని సమస్యను పట్టించుకోవడం లేదని విమర్శించారు. నూతనంగా రోడ్డు నిర్మాణం చేసేటప్పుడు ఈ సమస్య పరిష్కారం చేస్తామని దాటవేయటం సరికాదన్నారు. స్థానికులు గోలి శివశంకర్ మాట్లాడుతూ 15 రోజుల క్రితం పంచాయతీ, జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లామని, కొన్ని రోజుల తర్వాత సమస్యను పరిష్కరించకుండానే పరిష్కరించామంటూ మెసేజ్లు పెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. నడిరోడ్డుపై ఈ విధంగా మురికి నీరు నిలబడి ఉండటంతో ఆ ప్రాంతవాసులు దోమలు బారిన పడుతున్నారని చెప్పారు. ప్రతిరోజు అమరావతిపై వైపు వెళ్లడానికి నిలబడుతున్న ప్రయాణికులు కూడా నిలబడలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యను వారం రోజుల్లో పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో బి.నరసింహారెడ్డి, రవీంద్రారెడ్డి, చేవూరు నరసింహచారి పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న స్థానికులు, ప్రజాసంఘాల నాయకులు

రైతు,కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తహశీల్దార్ కార్యాలయాల వద్ద సంఘాల ధర్నా - అధికారులకు వినతులు

కౌలు రైతులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం గుంటూరు జిల్లాలో పలు మండలాల్లో రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఆద్వర్యంలో ధర్నాలు నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.

ప్రజాశక్తి - పెదకాకాని

మండలంలో రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై పాశం రామారావు సోమవారం పెదకాకాని తహసిల్దార్ పి.కృష్ణకాంత్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఏ పంటకు గిట్టుబాటు ధర అందలేదని అదేవిధంగా మార్కెట్లో ధరలు చూస్తే ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. దళారుల చేతిలో రైతులు దగా పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిని నమ్ముకున్న రైతులు సేద్యం చేసి గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదాయ భూముల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు ఇవ్వాలన్నారు.రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కనీస మాత్రం ధర కల్పించి నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభు త్వానికి సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు వెంటనేబకాయిలు చెల్లించి వారి పని దినాలు సంవత్సరానికి 200 రోజులు తగ్గకుండా కనీస వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. పెదకాకాని గొల్లమూడి మధ్య ఉన్న గుంటూరు ఛానల్ గేట్లు విరిగిపోవడంతో మీరు వృధాగా పోతూ రైతులు పంటలు వేసుకునే పరిస్థితి కనిపించడం లేదన్నారు.వాటి మరమ్మతులకు తక్షణమే చర్యలు చేపట్టాలని తాసిల్దార్ ను కోరారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు ఎస్. నీలాంబరం,బి.బాబురావు, కె. సత్యనారాయణ, వి.శివయ్య, కె.రంగారెడ్డి రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవటానికి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా గిట్టుబాటు ధరలకు పంటను కొనుగోలు చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ధర్నాలో భాగంగా సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తాసిల్దార్ ఐ సునీతకు అర్జీని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధర లేదు రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోవడం వలన ఎటువంటి నష్టపరిహారము అందటం లేదు ప్రభుత్వ పథకాలకు నోచుకోవటం లేదన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలని కూటమి ప్రభుత్వం కూడా అమలు చేస్తుందని విమర్శి ంచారు. వ్యవసాయ రంగానికి వ్యాపార సంస్థలకు పంపుసెట్లు బిగిస్తున్నారని ఇళ్లకు కూడా బి గిస్తారేమోనని తెలిపారు. జనసేన ఎన్నికల ముందు ఆత్మహత్యకు పాటుపడన వారి కుటుంబాలలో కొంతమందికి లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియా ఇచ్చినది ఇప్పుడు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ అందే విధంగా చట్టం మార్చడానికి ఎందుకు ప్రయత్నించటం లేదు అని ప్రశ్నించారు. భూ యజమానితో సంతకం లేకుండా కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జట్టు బాలరాజు వై స్టాలిన్ మందవ నాగమల్లేశ్వరరావు వై బ్రహ్మేశ్వర రావు బి అమ్మిరెడ్డి టి శ్రీనివాసరావు బి శేషగిరిరావు శివాంజనేయులు విజయలక్ష్మి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రాష్ట్రంలో నూటికి 70 శాతంగా ఉన్న కౌలు రైతులందరికీ కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ఒక్కో కౌలు రైతుకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామ సచివాలయ ఇన్చార్జి మహమ్మద్ అలీ కి వినతి పత్రాన్ని సోమవారం రైతు, కౌలు రైతు సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా శివ శంకర రావు మాట్లాడుతూ కూటమి పార్టీలుగా ఉన్న

పెదకాకానిలో వినతి పత్రం ఇస్తున్న సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు

కుంచనపల్లిలో వినతి పత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

ఫిరంగిపురం తహశీల్దార్‌కార్యాలయం వద్ద ధర్నాలో నాయకులు

మంగళగిరిలో ధర్నాలో మాట్లాడుతున్న పాశం రామారావు

మేడికొండూరులో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

తెలుగుదేశం జనసేన పార్టీలు ఎన్నికల వాగ్దానంలో భాగంగా తాము అధికారంలోకి వస్తే భూ యజమానితో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ పథకం కింద 20,000 ఇస్తామని నమ్మబలికారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం అవుతున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు కానీ, అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వ విధానాన్ని కూటమి ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని ఆయన విమర్శించారు. వెంటనే అన్నదాత సుఖీభవ పథకం ప్రతి కౌలు రైతులతో పాటు, ఓసి కౌలు రైతులకు కూడా ఇవ్వాలని రైతు కౌలు రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ మాట్లాడుతూ వాస్తవ సాగుదారుల పేరుతోనే వ్యవసాయ అధికారులు ఈక్రాప్ నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటకు ఈక్రాప్ చేయాలని, కౌలు రైతులు, సాగుదారుల పంట రుణాలు రీ షెడ్యూల్ చేసి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని కృష్ణ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, అమ్మిశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

కౌలు చట్టంలో సమూలమైన మార్పులు చేసి యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు మంజూరు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మంగళగిరి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో ఆయన మట్లాడారు. మంగళగిరి మండలంలోని పంట కాలవల్లో గుర్రపు డెక్క తొలగించాలని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రతి కౌలు రైతుకు, రైతుకు ఇవ్వాలని అన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర, కనీసం మద్దతు ధర కల్పించాలని కోరారు. నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులు సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, కనీస వేతనం రూ. 600 ఇవ్వాలని తెలిపారు. ఈ సంవత్సరం ఏ పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో కౌలు రైతు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు యు దుర్గారావు, ఎం పకీరయ్య, వివి జవహర్లాల్, జేవి రాఘవులు, ఎస్ ఎస్ చెంగయ్య, ఏ ప్రకాష్ రావు, వై కమలాకర్, ఎం బాలాజీ, కే గోపాల్ రెడ్డి, బి కోటేశ్వరి, పి.బాలకృష్ణ, ఎస్ నిర్మల, ఎం అరుణ, ఎం శివయ్య, పీవీ నరసింహారావు, సిహెచ్ వెంకటేశ్వరరావు, ఏ పున్నయ్య, ఎస్ కోటేశ్వరరావు,సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని, యజమానితో సంబంధం లేకుండా కౌలు కార్డు ఇవ్వాలని నల్ల బెర్లి పొగాకును కొనుగోలు చేయాలని ,ఉపాధి హామీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ ఫిరంగిపురం మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు సిఐటియు ఫిరంగిపురం మండల కార్యదర్శి ఎస్కే. మస్తాన్ వలి అధ్యక్షత వహించారు. ధర్నాలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కౌలు రైతులను ఆదుకుంటామని కౌవులు కార్డు ఇస్తామని, కౌలుదారులకు పంట రుణాలు ఇస్తామని ప్రస్తుతం ఉన్న కౌలు చట్టాన్ని సవరణ చేసి కౌలు రైతులకు ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి కావస్తున్నప్పటికీ ఇంతవరకు కౌలు రైతుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కౌలు రైతులందరూ అత్యంత పేదవారని, దళితులు, వెనుకబడిన తరగతుల వారు ఈరోజు కౌలుకు వ్యవసాయం చేస్తున్నారని వీరిని ప్రభుత్వం ఆదుకోవడం లేదని తెలిపారు . ఉపాధి హామీకి గతంలో ఇచ్చే సదుపాయాలను కూడా తీసివేశారని బడ్జెట్లో నిధులు తగ్గించాలని తెలిపారు .ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి కార్మికులకు గతంలో ఇచ్చిన మాదిరిగా పలుగు, పారా, మంచినీళ్ల కు డబ్బులు చెల్లించాలని అలాగే వేసవిలో ఇచ్చే 30 శాతం అలవెన్సును అదనంగా ఇవ్వాలని, మెడికల్ కిట్ ఇవ్వాలని ఉపాధి కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అనంతరం సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వోకి వినతి పత్రం సమర్పించారు కార్యక్రమంలో వెంకటేశ్వరరావు ,వెంకటేశ్వర్లు, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలో కేంద్రంలో అన్ని గ్రామాలలో సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపచేయాలని కౌలు రైతు సంఘం నాయకులు బొట్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం పలు రకాల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో మేడికొండూరు తాసిల్దార్ హరిబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా బొట్ల రామకష్ణ మాట్లాడుతూ దేవాలయం భూములు సాగు చేసే రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కారసాల ఇమామ్ షరీఫ్,ఎం సీతారాములు,కరిముల్లా,టీ బాజీ,సాగర్, కొలకలూరి జ్యోతి, ఎంకాయమ్మ పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్‌లు అందచేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్

మూగ, చెవిటి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు

ప్రజాశక్తి-గుంటూరు

డిగ్రీ చదివే మూగ, చెవిటి విద్యార్థకలు 2024-25 విద్యా సంవత్సరానికిగాను ఆరుగురు విద్యార్థులకు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ చేతులమీదుగా ల్యాప్‌టాప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరములో డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కోర్సులు చదివే దివ్యాంగులు www.apdas cac.ap.gov.–in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి అర్హత మేరకు ఏ.పి.డీఫరెన్షియల్ అండ్ సీనియర్ సిటిజన్ అసిస్టెన్స్ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా ల్యాప్ టాప్‌లు అందిం చడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏ.డి సువార్త, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, ఆర్డీఓ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కాలుష్యం నివారణ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని (జూన్ 5వ తేదీ) పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు వారు రూపొందించిన 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం ' గోడ పత్రికలను, క్లాత్ (గుడ్డ) సంచులను జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ అవిష్కరించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు , లక్ష్మీ కుమారి , స్టెప్ సిఇఓ చంద్ర ముని, ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ ఎండి.నజీమా బేగమ్, ఆర్డిఓ కే. శ్రీనివాస రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అక్షయ విద్యాలయం పూర్వ విద్యార్థికి ఐఐటిలో ర్యాంకు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఇండియన్ ఇనిస్టిట్యూట్ టెక్నాలజీ (ఐఐటి)లో అక్షయ విద్యాలయం పూర్వ విద్యార్థి వెలగా తేజో తన్మయి మంచి ర్యాంక్ సాధించినట్లు అక్షయ విద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులకు ఉన్నత శిక్షణ ఇస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. తమ పాఠశాల నుండి చదివి అన్ని రంగాలలో రాణిస్తున్న తేజో తన్మయికి పాఠశాల చైర్మన్ రాఘవయ్యచౌదరి, పాఠశాల కరస్పాండెంట్ శ్రీవల్లి పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ వీరనారాయణరావు

ఐఐటి, జేఈఈ ఫలితాల్లో వివేక విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తెనాలి : ఐఐటి, జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో వివేక విద్యార్థులు సత్తా చాటారు. వారిని సోమవారం కళాశాల ఆవరణలో డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ రావు, అధ్యాపక బందం అభినందించారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం జేఈఈ మెయిన్స్ 99.37 శాతం మార్కులు సాధించిన తూను గుంట్ల పవన్ కుమార్ ఒసి విభాగంలో జాతీయస్థాయిలో 4759 ర్యాంకును, ఎస్సీ విభాగంలో మనోజ్ కుమార్ 3098, కంచర్ల రమేష్ 3280 ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. దాదాపు 16 లక్షల మంది విద్యార్థులు దేశవ్యాప్తంగా పోటీ పడగా వివేక విద్యా సంస్థలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయిలో మంచి ర్యాంకులు సాధించడం అభినంద నీయమని అన్నారు. కార్యక్రమంలో సీఈవో ఉదయ్ కిరణ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

5న 10 వేల మందితో సామూహిక యోగా

పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న కలెక్టర్

యోగాంధ్ర మాసోత్సవ వేడుకలలో భాగంగా ఈ నెల 5న నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డులోని డాక్టర్ కోడెల శివ ప్రసాద్ స్టేడియంలో 10వేల మందితో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించ నున్నట్లు కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. ఈ కార్య క్రమానికి పెద్ద ఎత్తున జిల్లా ప్రజలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం యోగాంధ్ర మాసోత్సవంపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 4న ప్రముఖ పర్యాటక కేంద్రం నాగార్జున సాగర్ వద్ద వెయ్యి మందితో సామూహిక యోగా నిర్వహిస్తామన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ల వేగవం తం చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు యోగా ఆవశ్యకత గురించి అవగా హన కల్పించి, రోజూ ఉదయం గ్రామ, వార్డు సచివాలయాల వద్ద స్థానికులతో సామూహిక యోగా కార్యక్రమాలు నిర్వ హించాలన్నారు.

సీజనల్ వ్యాధులను అరికట్టండి...

రానున్న వర్షాకాలంలో జిల్లాలో సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. గ్రామాల్లో రోజూ పారిశుధ్య కార్య క్రమాలు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశం చారు. ప్రతి మంగళవారం, శుక్రవారం వైద్య సిబ్బంది గ్రామా ల్లో పర్యటించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. రానున్న ఖరీఫ్ కు సన్న ద్ధం కావాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

టైపిస్టు ఏడుకొండలు దంపతులను సన్మానిస్తున్న మహతి

ఏడుకొండలుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - వినుకొండ

జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో టైపిస్టుగా పని చేస్తున్న ఎం ఏడుకొండలు పదవి విరమణ సందర్భంగా న్యాయ వాదు లు, కోర్టు సిబ్బంది, కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో ఘన సన్మానం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఎం మహతి. న్యాయమూర్తి మాట్లాడుతూ కొండలు క్రమశిక్షణతో పనిని పూర్తి చేస్తారని తెలిపారు. సీనియర్ టైపిస్టుగా వారి సేవలు మర్చిపోలేనివి అని తెలియజేశారు. పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడారు. కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ ఎం శ్రీనివాసరావు, సెక్రటరీ పి గౌస్ మొహిద్దిన్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ పీ వీ రమణారెడ్డి, ట్రెజరర్ వి శివశంకర్ బాబు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, కోర్టు సిబ్బంది, ఇతర కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని రైతు సేవా కేంద్రాలలో పచ్చిరొట్ట విత్త నాలు రైతులకు అందుబాటులో ఉంచినట్లు ఏవో ఆర్ రామారావు సోమవారం తెలిపారు. 12 గ్రామ సచివాల యాల పరిధిలోని ఆయా రైతు సేవా కేంద్రాలలో 86 క్విం టాళ్ల జనుములు 50 శాతం రాయితీతో రైతులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. 10 కిలోల బ్యాగ్ పూర్తి ధర రూ.1090లు కాగా 50 శాతం రాయతీతో రూ.545లు రైతులు చెల్లించాలన్నారు. జీలుగా, పిల్లి పెసర, మినుము, పెసర, కంది విత్తనాలు కావాల్సిన వారు రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు.

పోటాపోటీగా స్వరనీరాజనం

పాటలపోటీని వీక్షించేందుకు పోటెత్తిన శ్రోతలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న అతిథులు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

గానగంధర్వుడు డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం 79 వ జయంతిని పురస్కరించుకొని మాచర్ల పట్టణంలో డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ పేరుతో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఆదివారం నిర్వహించిన "స్వరనీరాజనం" తెలుగు సినిమా పాటల పోటాపోటీగా జరగగా, పోటీలకు శ్రోతలు పోటెత్తారు. పోటీలకు జిల్లా స్థాయిలో ఇప్పటి వర కూ ఎన్నడూ లేని విధంగా వివిధ ప్రాంతాల నుండి 150 మంది గాయనీగాయకులు పాల్గొన్నారు. పోటీలు సోమ వారం తెల్లవారు జాము మూడు గంటల వరకు కొన సాగా యి. కార్యక్రమాన్ని డాక్టర్ ముటుకుల కమలాసన్ ప్రారం భించారు. కళాపరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి మాట్లాడుతూ "స్వరనీరాజనం" పాటల పోటీలకు విచ్చేసిన గాయనీ గాయకులందరికీ ఆయన కళాపరిషత్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. పోటీలలో ప్రథమ బహుమతి రూ.10వేలను విజయవాడకు చెందిన ఎమ్మెస్ శివ బాబు, ద్వితీయ బహుమతి రూ.7వేలను వి ఆనందరావు, తృతీయ బహుమతి రూ.5వేలను కెయం నాయుడు, నాలుగవ బహుమతి రూ.4వేలను బి. కోటేశ్వరరావు, ఐదవ బహు మతి రూ.3వేలను వేజెండ్లకు చెందిన వెంకటేశ్వర్లు గెలు పొందారు. వారితో పాటుగా మరో 35 మందికి వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను అంద జేశారు. లక్కీ డ్రా ద్వారా పది మంది మహిళలకు వెయ్యి రూపాయల ఖరీదు చేసే చీరలను అంద జేశారు. కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పదవ తరగతి, ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులకు కళా పరిషత్ తరపున జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమా నికి గౌరవ అతిథిగా విచ్చేసిన మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్ మాట్లాడుతూ మాచర్లలో మునుపెన్నడూ లేనివిధంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ పేరుతో నిర్వహించిన "స్వర నీరాజనం" పాటల పోటీలకు విశేష స్పందన లభించిందని అన్నారు. అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తిని, ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ పులుసు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరిరాజు, ఆర్గనై జింగ్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవ రావు, కార్యవర్గ సభ్యులు కాశిబోయిన శివశంకర్,గట్ల కోటి రెడ్డిని ఆయన అభినందించారు. వ్యాఖ్యాతలుగా చుండూరు వెంకటేశ్వర్లు, కుర్రి శాయిమార్కొండారెడ్డి, ప్రత్తిగొడుపు నరసరాజు వ్యవహరిం చారు. సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాధరణి మురళి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో చిన్న పత్రికల సంఘం రాష్ట్ర కోశాధికారి విద్యాధరణి నరసరాజు, కృష్ణవేణి జూనియర్ కాలేజ్, ఎస్‌విఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ యన మదల వెంకట రామయ్య, సైకాలజిస్ట్ ఎంబిఎస్ కోటే శ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహా రావు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు, లైన్స్ క్లబ్ రోటరీ క్లబ్ న్యాయవాదులు, డాక్టర్లు, పురప్రముఖులు పాల్గొన్నారు. పోటీలకు హైదరా బాదుకు చెందిన రాజగోపాల్, కళ్యాణి, విశ్వేశ్వర రావు, గొట్టిపాటి రామారావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

రేపు వెన్నుపోటుదినంగా పాటిద్దాం

మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

ప్రజాశక్తి - అమరావతి

పోస్టరును ఆవిష్కరిస్తున్న శంకరరావు

పెదకూరపాడు నియోజక వర్గం క్రోసూరు "నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉదయం 10 గంట లకు జరిగే నిరసన కార్య క్రమా న్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర రావు పిలుపు నిచ్చారు. మోస పూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి, ప్రకటించిన పథకాలను అట కెక్కించి, ప్రజలకు వెన్ను పోటు పొడిచిన ప్రభుత్వ విదానానికి నిరసన వ్యక్తం చేద్దాం అన్నారు. ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానా లతో ప్రజల్ని మభ్యపెట్టి, గెలిచిన తర్వాత పథకాలను అమలు చేయకుండా ప్రజల్ని వెన్ను పోటు పొడిచిన చంద్రబాబు ప్రభుత్వ మోసపూరిత విధానానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ, ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమా లు చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మో హనరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు జూన్04న - వెన్నుపోటు దినం కార్య క్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. పెదకూరపాడు నియోజక వర్గం క్రోసూరు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద జూన్ 04 బుధవారం నాడు ఉదయం 10 గంటలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళి అర్పించి, అనంతరం క్రోసూరు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసా మన్నారు. పెద కూరపాడు నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్

సోమవారం సత్తెనపల్లి రఘురాం నగర్‌లోని ప్రజా వేదికలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమానికి జిల్లా పరిషత్తు చైర్మన్ కత్తెర హేనీ క్రిస్టినా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సత్తెనపల్లి నియోజకవర్గం లో 81 మంది లబ్ధిదారులకు రూ.65 లక్షల 79 వేల 351ల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారా యణ జడ్పీ చైర్మన్ హేనీ క్రిస్టినా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు రోడ్‌లో ఉన్న జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ నిర్మాణానికి నిధులు మం జూరు చేయడంతో పాటు షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తే జిల్లా పరిషత్‌కి ఆదాయం వస్తుందని తెలిపారు. సత్తనపల్లి నియోజక వర్గ అభివద్ధికి జిల్లా పరిషత్ నుంచి రూ.90లక్షల నిధులు మంజూరు చేసి నందుకు జడ్పీ చైర్మన్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.బార్ కౌన్సిల్ విజ్ఞప్తి మేరకు నూతన కోర్టుల నిర్మాణానికి జడ్పీ స్థలాన్ని అందజేసేందుకు జిల్లా పరిషత్ ముందుకు వచ్చిం దన్నారు. హేనీ క్రిస్టినా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయిస్తా మని చెప్పారు. కూటమి ప్రభుత్వం విద్యా,వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుం దని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ కోమటి నేని శోభా రాణి, టిడిపి నాయకులు యెలినేడి రామ స్వామి, దరువూరి నాగేశ్వరరావు, చౌటశ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదలకిచ్చిన హామీలను అమలు చేయండి

ప్రజాశక్తి-ఈపూరు

కూటమి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను వెంట నే అమలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల రామారావు డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపట్టా రు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గ్రామాలలో ఇల్లులేని నిరుపేదలు ఇంటి స్థలం కోసం ఎదురుచూస్తున్నా రని ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు స్థలం ఇస్తా మని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాల న్నారు. ఏడాది గడిచిన సూపర్ సెక్స్ పథకాలు చేయలేదని, పింఛన్ మాత్రమే పెంచి ప్రజా ఆర్భాటాలు చేస్తున్నారే తప్ప మిగిలిన హామీలు అమలు చేయడంలేదన్నారు. అనంతరం తహసిల్దార్. ఎ.నళినికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిపిఐ నాయకులు కార్యకర్తలు అందజేశారు.

అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అర్హులైన నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయా లంటూ సోమవారం సిపిఐ రొంపిచర్ల మండల శాఖా ఆధ్వ ర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది కావస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి అమలు చేయలే దన్నారు. కూటమి ప్రభుత్వము ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని అమలు చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యం లో ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ బి.నిర్మలకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జమ్ములమూడి వెంకటే శ్వర్లు, నాయకులు తానం మత్తయ్య, హుస్సేన్, మధు సూదనరావు, తన్నీరుకోటయ్య, వెన్నాగోపిరెడ్డి పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవింగ్‌ను నియంత్రించండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఇటీవల గుంటూరు ఒంగోలు జాతీయ రహదారిపై బోయపాలెం గుడికెళ్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయ పడిన హోంగార్డు శ్రీనివాసరావును,వారి కుమారుడిని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర నాయకులు మాదాసు భానుప్రసాద్ సోమ వారం ఆయన గృహంలో పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ జాతీయ రహదారిపై మద్యం తాగి డ్రైవింగ్ చేస్తూ, వెనక నుండి అతి వేగంగా వచ్చి గుద్దటం ద్వారా ప్రమాదం జరిగినట్టుగా శ్రీనివాసరావు చెప్పారని అన్నారు. భాను ప్రసాద్ మాట్లాడుతూ కొన్ని మాసాల కిందట కోటప్పకొండ రోడ్లో విధులు నిర్వహించి వస్తున్న ఒక కానిస్టే బుల్ కూడా రోడ్డు ప్రమాదం కారణంగా మృతి చెందారని గుర్తు చేశారు.అధికారులు స్పందించి డ్రంక్ అండ్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్‌ను నియంత్రించాలని కోరారు.

వెన్నుపోటుకు ప్రతిరూపం జగన్‌మోహన్‌రెడ్డి

ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

ప్రజాశక్తి - అమరావతి

వెన్నుపోటుకు ప్రతి రూపం వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జగన్ మోహన్ రెడ్డేనని కుటుంబ సంబంధాల నుంచి రాజకీయాల దాకా, బీసీల నుంచి పేదల దాకా ఎవరినీ వదలకుండా మోసం చేసిన మోసగాడు జగన్ అని పెదకూర పాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియో జక వర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు ధర్నాలు చేస్తూ వెన్నుపోటు అంటూ అరవడం దొంగే దొంగ అన్నట్టుందన్నారు.కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి, వైసీపీ పార్టీని స్థాపించిన ద్రోహ రాజకీయ చరిత్ర జగన్ రెడ్డిదన్నారు. బాబాయ్‌ని హత్య చేయించి రాజకీయంగా, శారీరకంగా అడ్డుతొలగించునేందుకు జగన్ కుట్ర చేశారన్నారు. తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటివేసి జగన్ కుటుంబ వ్యవస్థను అపహాస్యం చేశారన్నారు. జగన్ రెడ్డి నాటకాలు ఇప్పటికైనా మానుకోవాలన్నారు. దోపిడీ, దుర్వినియోగం, జగన్ మోసపు మాటలకు ఇక ఎండ్ కార్డు వేయాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నేతృత్వం లో న్యాయబద్ధమైన పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు.



తహశిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కాలనీ వాసులు, తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు

దాసుల కాలనీ వాసుల కష్టాలు తీర్చండి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని బేతపూడి, గుండాలపాడు గ్రామాలల్లోని దాసుల కాలనీ వాసుల కష్టాలు తీర్చాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫిరంగిపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ మండలంలోని బేతపూడి, గుండాలపాడు గ్రామాలలో దాసుల సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు 200పైగా నివాసముంటున్నారని, 30, 40 సంవత్సరాల క్రితం వారికి ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇచ్చిందని వాటికి సంబంధించిన పట్టాలను హౌసింగ్ బోర్డులో ఉంచి ఇంతవరకు వారికి అందజేయలేదని ఇప్పటికే ఆ ఇంటి మీద ఉన్న రుణాలను గతంలోనే చెల్లించారని అయినప్పటికీ పట్టాలు వారికి ఇవ్వకపోవడం సరైనది కాదని వెంటనే ఇళ్ల పట్టాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇల్లు దెబ్బతినిపై కప్పులు పెచ్చులు ఊడిపోతుందని దీంతో వారి ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే ఇల్ల పట్టాలు లేక నానా అవస్థలు పడుతున్నారని వారు వ్యక్తిగతంగాలోను తీసుకోవటానికి కూడా అనర్హులుగా మిగిలిపోతున్నారని తెలిపారు. ఈ సమస్యపై గతంలో అనేకసార్లు ప్రభుత్వాధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. అలాగే మండలంలో అన్ని గ్రామాల్లోనూ ఇల్లు లేని పేదలు ఉన్నారని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా ప్రభుత్వ భూములు నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. బేతపూడి, గుండాలపాడు గ్రామాలకు స్మశానం లేక రోడ్డు పక్కనే చనిపోయిన వారిని పూడ్చవలసిన దీనావస్థ పరిస్థితి ఉందని తెలిపారు. గత ప్రభుత్వం స్మశాన స్థలం కేటాయిస్తామని సర్వే చేయించిందని ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా స్మశాన స్థలం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తుందని, ఈ సమస్యపై అధికారులతో మాట్లాడుతుంటే పై అధికారులు అడిగి చెప్తామని అంటున్నారని ఇది సరైనది కాదని అత్యంత పేదవాళ్ళు అయినటువంటి వీరికి వెంటనే స్మశాన భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే నరసరావుపేట హైవే నుండి పొనుగుపాడు గ్రామంలోకి వెళ్లే రోడ్డు దారుణంగా గుంటలు పడి చెరువులను తలపిస్తున్నాయని ఈ సమస్యపై ప్రజాప్రతినిధులను కలిసినప్పటికీ సమస్య పరిష్కారం చేస్తామని మాటలైతే చెబుతున్నారు గాని ఇంతవరకు ఒక తట్ట మట్టి కూడా వేయలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిఐటియు ఫిరంగిపురం మండల కార్యదర్శి ఎస్.కె. మస్తాన్ వలి, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన నాగ శ్యామలరావును సత్కరిస్తున్న ప్రముఖులు

నాగ శ్యామల రావుకు సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి

సికె జూనియర్ కళాశాల అధ్యాపకులు కోట నాగశ్యామలరావుకు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీచే డాక్టరేట్ అందజేసింది. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలో రామనాథం చిన్నకోటయ్య శివపార్వతమ్మ వృద్ధుల సేవాశ్రమంలో ఆశ్రమ అధ్యక్షులు రామనాథం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శ్యామలరావు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దత్తాశ్రమం పీఠాధిపతి పోలంకి చిన్నసుబ్బారావు, దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు బల్లా వెంకటరమణ, అల్లక తాతారావు, యునెస్కో క్లబ్ దక్షిణ భారత ప్రాంతం ఇంచార్జి రామనాథం పరమేశ్వర రావు, ఆనెం శంకర్రావు, ముతిక సత్యనారాయణ, దీపాల సాంబశివరావు, రంగస్థల కళాకారులు ఇవటూరి ప్రసాద్ బాబు, ఆకురాతి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని హర్షితను అభినందిస్తున్న కమిషనర్, ఏపీఎస్పీ కమాండెంట్

విద్యార్థిని హర్షితకు సత్కారం...

ప్రజాశక్తి - మంగళగిరి

పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఏపీఎస్పీకి చెందిన డి.హర్షిత అనే విద్యార్థినికి మంగళగిరి గివింగ్ బ్యాక్ టు సొసైటీ(జీబీఎస్) ఆధ్వర్యంలో 10వేల రూపాయల నగదు ప్రోత్సాహ బహుమతి సోమవారం అందజేశారు. కమిషనర్ అలీమ్ భాషా చేతుల మీదుగా విద్యార్థిని హర్షితకు నగదు చెక్కు అందజేశారు. అదే విధంగా ఏపీఎస్పీ బెటాలియన్‌లోని కమాండెంట్ క్యాంప్ కార్యాల యంలో కమాండెంట్ కె.నగేష్ బాబు, అడిషనల్ కమాండెంట్ డి.ఆశీర్వాదం, విద్యార్థిని హర్షితను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ యు రవి, పీవీ హనుమంత్, కె వెంకటేశ్వరరావు, డీవీ రావు, మురళీ కఅష్ణ, పాల్గన్నారు. కాగా విద్యార్థిని హర్షిత తండ్రి కోటేశ్వరరావు బెటాలియన్‌లో ఎమ్టీ గ్రూపులో పని చేస్తున్న నేపథ్యంలో ఎండీఓ ఆర్ఐ బీ వెంకట్రావు గ్రూప్ తరపున విద్యార్థిని హర్షితను అభినందించారు.

మలేరియా నివారణ మాసోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక హెల్త్ సెంటర్, మలేరియా సబ్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం మలేరియా నివారణ మాసోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష ప్రారంభించారు. మలేరియా నివారణ, అవగాహనపై ఏఎన్ఎంలు, ఆశాలు, హెల్త్ సెంటర్ సిబ్బంది, రోగులచే డాక్టర్ అనూష ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడారు. ప్రభుత్వం మలేరియా వ్యాధి గురించి అవగాహన కల్పించడానికి, నివారించడానికి మలేరియా మాసోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ దీక్షిత, డాక్టర్ గీత, డాక్టర్ గ్లోరీ, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎ.శ్రీమన్నారాయణ, సూపర్‌వైజర్ టి.సైదులు, హెల్త్ అసిస్టెంట్ కడియం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, అధికారులు

జులై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి

దేశ వ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మంగళగిరిలో మధ్యాహ్నం భోజన పథకం కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు వైకమలాకర్, ఎండిఎం నాయకులు జి.శంకర్, కుమారి, ఎం.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న సిఐటియు నాయకులు

బాల విద్యాలయంలో సుభాష్‌చంద్రబోస్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - తాడేపల్లి

ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి తెల్ల వాళ్ళ గుండెల్లో నిద్రించిన దేశభక్తుడు, వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని టిడిపి మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ఎం.సత్యనారాయణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం తాడేపల్లి సుందరయ్య నగర్, మహానాడులోని నేతాజీ బాలవిద్యాలయంలో భరతమాత ముద్దుబిడ్డ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ బాలవిద్యాల యం కరస్పాండెంట్ సిహెచ్ హరినాథ్, ప్రిన్సిప ల్ పి హెచ్ వి రమణ, ఋషి విద్యాలయం తాళ్లూరి శ్రీనివాసరాజు, శ్రీప్రతిభ స్కూల్ లక్ష్మీప్రసాద్, తాడేపల్లి పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి ధారా దాసు, మాజీ కౌన్సిలర్ చిన్నపోతుల చిన్న (సుబ్బారావు), కనకదుర్గ దేవస్థానం డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్,అన్నెం కుసుమ,కొసరాజు శైలజ,పత్రిపల్లి కఅష్ణవేణి, ఈశ్వరి,కంభం సాయి చంద్, గంధం సురేష్, కె.అంజిరెడ్డి, మాలిక, సంక్రాంతి అశోక్, దొడ్డిపాటి వెంకటేశ్వరరావు, వెంకటేష్ యాదవ్, వివిధ స్కూలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నేతాజీ బాల విద్యాలయం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొన్న కార్మికులు

181వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

33 సంవత్సరాలుగా ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్య పరిష్కారంగా పోవటానికి పాలకులు అవలంభించిన విధానాలే కారణమని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు విమర్శించారు. తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 181వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలు యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్‌తో కలిసి దుర్గారావు ప్రారంభించి మాట్లాడారు. దీక్షలో ఎస్.కె. ఇస్మాయిల్, పిచ్చయ్య, సాంబయ్య, ఇజ్రాయిల్, గురవయ్య కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరరావు, దుర్గా భవాని, శారదా, రమణమ్మ, సారమ్మ, రమాదేవి, బి.సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

సూపర్ సిక్స్ అమలు చేయాలని ఆందోళన

ప్రజాశక్తి - తాడికొండ

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికలు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాన్ని ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అనంతరం తహసీల్దార్ మెహర్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు, రైతు సంఘం నాయకులు బాణావత్ భద్రయ్య, జోజి, రైతులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న ట్రస్ట్ ఛైర్మన్ సాంబశివరావు

ఉచిత మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రీ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్డు వద్ద శ్రీ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘ కార్యాలయం ఎదుట ఆ సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద సోమవారం ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నంగలం ప్రసాద్, కర్నాటి శివ సత్యనారాయణ, పంచల శివన్నారాయణ, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, నల్లమోలు నాగరాజు, బేతపూడి మధు, రెడ్డి వీర రాఘవులు, నంద్యాల గోపాలకృష్ణ పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ పరిశీలించిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - తెనాలి

ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరును సబ్ కలెక్టర్ అంజనా సింహ సోమవారం పరిశీలించారు. నియోజకవర్గంలోని తెనాలి పట్టణం, కొల్లిపర ప్రాంతంలో రేషన్ షాపులను ఆమె తనిఖీ చేశారు. స్టాకు, లబ్ధిదారుల వివరాలు, తూకం, రికార్డుల నిర్వహణ వంటి వివరాలను ఆమె పరిశీలించారు. రేషన్ డీలర్లకు పలు సూచనలు చేశారు. నిర్దేశించిన సమయాలలో షాపులు తెరిచి ఉంచాలని, డీలర్లు అందుబాటులో ఉండి వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆమె ఆదేశించారు. ఆమె వెంట పలువురు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

- గ్రీవెన్స్ అర్జీలను

సకాలంలో పరిష్కరించాలి

అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్

ప్రజాశక్తి - గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, స్టెఫ్ సిఇఓ ఆర్. చంద్రముని, ఆర్డిఓ శ్రీనివాస రావు ప్రజల నుండి 206 పిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అన్ని శాఖల్లో అమలు చేయాలి..

ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను అన్ని ప్రభుత్వ శాఖలలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ కోరారు. ఈమేరకు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. 30 ఏళ్లుగా పోరాడిన ఫలితంగా కూటమి ప్రభుత్వంలో వర్గీకరణ సాధ్యం అయ్యిందన్నారు. అయితే కొన్ని శాఖలో ఈ స్ఫూర్తిని అర్థం చేసుకోవట్లేదన్నారు. ఉద్యోగాలు, పదోన్నతులు, విద్యా సంస్థల ప్రవేశాలు, అన్ని శాఖల్లోనూ అమలు చేయాలని కోరారు. కావున అన్ని శాఖల్లో అమలు చెయ్యటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో మాదిగ జనసేవా సమితి నాయకులు చావలి బాలస్వామి, అత్తోట జోసఫ్ కుమార్, కె.భగవాన్‌దాస్, దాసరి జాన్‌బాబు తదితరులున్నారు.

పొలం ఆన్‌లైన్ చేయాలని 9 ఏళ్లుగా తిరుతున్నాను

తన పొలం ఆన్‌లైన్‌లోకి ఎక్కించా లని తొమ్మిదేళ్లుగా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం చేయట్లేదని ఫిరంగిపురం మండలం, మునగపాడుకు చెందిన మాదాసు హనుమంతరావు అర్జీ అందచేశారు. మేరికపూడి రెవెన్యూ పరిధిలోని 221బి సర్వే నంబర్‌లో తన పొలం 50 సెంట్లు ఆన్‌లైన్ చేయాలని ఎంఆర్‌ఓ ఆఫీసుకు వెళుతుంటే సైట్ పనిచేయట్లేదని చెబుతున్నారన్నారు. రెండేళ్ల నుండి రీసర్వేలో ఆటోమేటిక్‌గా ఆన్‌లైన్ అవుతుందని కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని చెబుతున్నారని, కానీ సమస్య మాత్రం పరిష్కారం కావట్లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

విభిన్నప్రతిభావంతుల కోసం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలి..

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని విభిన్న ప్రతిభావంతుల వసతి గృహ ప్రాంగణంలో వికలాంగుల ఉపాధి కోసం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని విభిన్న ప్రతిభావంతులు అర్జీ అందచేశారు. తామంతా అక్కడ హాస్టల్‌లో చదువు కొని, వివాహాలు చేసుకున్నామని, ఇప్పుడు ఉపాధి కోసం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కోరగా, వారు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజలకు సేవలందించాలి : కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - పెదనందిపాడు

విజ్ఞాన కేంద్రం బహుముఖ కార్యక్రమాల నిర్వహణతో ప్రజలకు సేవలందించాలని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు అన్నారు. స్థానిక తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో సోమవారం మహిళలకు కుట్టు శిక్షణ 4వ బ్యాచ్ సోమవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా కె.ఎస్. లక్ష్మణరావు హాజరయ్యారు. అనంతర జరిగిన సభకి విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షత వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం నిర్మాణ సమయంలో దీన్ని నిరంతరం నడపడం సాధ్యమేనా అనే సందేహం కలిగిందని అన్నారు. ఒక్కో బ్యాచ్ మూడు నెలల పాటు నాలుగు బ్యాచ్‌లు నడపడం అభినందనీయమని, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. యువకులకు కంప్యూటర్ శిక్షణ ప్రారంభించాలని, నవంబర్, డిసెంబరు నెలలో బాలోత్సవం నిర్వహించాలని కోరారు. ప్రముఖ వ్యాపారవేత్త అరవపల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి విజ్ఞాన కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వ్యాపార వేత్త ముద్దన రాఘవయ్య మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం నిర్వహణకు తమ వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. కుట్టు శిక్షణ పొందిన మహిళలకు దాతల సహకారంతో పలువురు పేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందించామన్నారు. శిక్షణ పొందిన మహిళలలకు సర్టిఫికెట్‌లు ఇస్తామనారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త దాసరి శేషగిరిరావు, నూతి బాపయ్య చౌదరి తల్లిదండ్రులు సుబ్బారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణను ప్రారంభిస్తున్న కె.ఎస్.లక్ష్మణరావు

ఖాసింను అభినందించిన యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఒన్‌చార్జి హెచ్‌ఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, గ్రేడ్-2 హెచ్‌ఎంగా పదోన్నతిపై ఎర్రగొండపాలెం ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె.ఎండి.ఖాసింను యుటిఎఫ్ నాయకులు అభినందించారు. సోమవారం యుటిఎఫ్ కార్యాలయంలో శాలువా కప్పి, పూలబొకే అందచేసి సత్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఖాసిం, హెచ్‌ఎంగా, ఉర్దూ డిఐగా పనిచేస్తూ విద్యాశాఖకు విశిష్ట సేవలు అందిస్తున్నారన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ ఖాసిం అజాతశత్రువు అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కమిటి సభ్యులు కె.రంగారావు, పి.హనుమంతరావు. కె.చెన్నకేశవరావు, గఫార్, ఎం.ధనరాజారావు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో మెరిసిన భాష్యం విద్యార్థులు

ప్రజాశక్తి - గుంటూరు

జేఈఈ అడ్వాన్స్ - 2025 ఫలితాలలో తమ విద్యార్థులు ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులతో సంచలనం సృష్టించారని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. సోమవారం విడుదలైన ఫలితాలలో భాష్యం ఐఐటి జేఈఈ అకాడమీ విద్యార్థులు ఎస్.వెంకటసాయి చక్రి ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 33వ ర్యాంకు, ఎం. శ్రీకర గణేష్ 104వ ర్యాంకు, ఎన్.ఆకాష్ 108వ ర్యాంకు, టి.విక్రమ్‌లెవీ 146వ ర్యాంకు, డి.జస్వంత్ బాలాజీ ఆలిండియా 151వ ర్యాంకు, జి.సాయిమనోజ్ఞ 152వ ర్యాంకులు సాధించి జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగురవేశారన్నారు. అదేవిధంగా వివిధ కేటగిరిలలో ఎస్.వెంకట సాయిచక్రి ఆలిండియా 3వ ర్యాంకు,

ర్యాంకర్లను అబినందిస్తున్న భాష్యం రామకృష్ణ

ఎన్.ఆకాష్ 11వ ర్యాంకు, కె.యశ్వంత్ 11వ ర్యాంకు, కె.షణ్ముఖసాయి 15వ ర్యాంకు, టి.విక్రమ్‌లెవీ 21వ ర్యాంకు, డి.జస్వంత్ బాలాజీ 22వ ర్యాంకు, పి.లక్ష్మీనారాయణ 26వ ర్యాంకు, ఎస్.వి. సాయిచక్రి 33వ ర్యాంకు, కె.పార్థసారథి 36వ ర్యాంకు, సి.హెచ్. దివ్యశ్రీ 42వ ర్యాంకు, డి. సుభాష్ 48వ ర్యాంకు, ఎస్.కె. అబ్దుల్ రహీమ్ 68వ ర్యాంకు, ఎం.సాయితేజ 77వ ర్యాంకు, జి.రాధాశ్యామ్ 91వ ర్యాంకు వంటి 100లోపు 14 ఆలిండియా ర్యాంకులు, 200లోపు 26 ర్యాంకులు, 500లోపు 57 ర్యాంకులు, 1000లోపు 91 ర్యాంకులు, 2000లోపు 124 ర్యాంకులు, 5000లోపు 218 ఆలిండియా ర్యాంకులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రామకృష్ణ జెఈఈ మెయిన్లో ఓపెన్ కేటగిరిలో 100 పర్సంటైల్‌తో పాటు ఆలిండియా 18వ ర్యాంకు సాధించిన జి.సాయిమనోజ్ఞకు రూ.5 లక్షలు. జెఈఈ అడ్వాన్స్ ఓపెన్ కేటగిరిలో అలిండియా 33వ ర్యాంకు సాధించిన ఎస్.వెంకట సాయిచక్రికి రూ.5 లక్షలు. శ్రీకర గణేష్, ఎన్. ఆకాష్‌కు రూ.2 లక్షలు, టి.విక్రమ్ లెవీ, డి. జస్వంత్ బాలాజీలకు రూ. లక్ష చొప్పున ఉన్నత చదువుల నిమిత్తం నగదు ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ ఛైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్‌లు అభినందించారు.

ర్యాంకర్లను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్లు

జెఈఈ ఫలితాల్లో మ్యాట్రిక్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుంటూరు

జెఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాల్లో మ్యాట్రిక్స్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల డైరెక్టర్లు రామిరెడ్డి, ఏడుకొండలు తెలిపారు. తమ విద్యార్థులు వివిధ కేటగిరీలలో డి.శివతేజ 1179, కె.పరిమళ సౌమ్య 2682, కె.చరణ్‌తేజ 3041, జె.వి.హర్ష నారాయణ 5051, సిహెచ్.హాసిని 5060, ఎం.చెల్సే 5376 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు.

ర్యాంకర్లతో ఎజిఎం, డీన్‌లు

శ్రీచైతన్య ప్రభంజనం

జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ఆలిండియా స్థాయిలో వివిధ కేటగిరీల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల అకడమిక్ డైరెక్టర్ బప్పన సుష్మ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎగ్జిక్యూటివ్ ఎజిఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గుంటూరు జోన్ నుండి తమ కళాశాల విద్యార్థులు ఎన్.హేమంత్ అభిరామ్ 48వ ర్యాంకు, బి.రుద్రతేజ 309వ ర్యాంకు, బి.రాజునాయక్ 378వ ర్యాంకు, జి.శైష్ణవి 405వ ర్యాంకు, కె.హర్ష వర్ధన్ 414వ ర్యాంకు, ఎండి.తభిష్‌ఐమన్ 674వ ర్యాంకులతోపాటు వెయ్యిలోపు 21, రెండు వేలలోపు 34, ఐదువేలలోపు 66 మంది, పదివేలలోపు 127 మంది ర్యాంకులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులను ఎజిఎం దుర్గాప్రసాద్, డీన్‌లు సురేష్, చంద్రశేఖర్, క్రిష్ట అసోసియేట్ డీన్ హరిబాబు తదితరులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్ వరదారెడ్డి

ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

జేఈఈ అడ్వాన్స్ - 2025 ఫలితాలలో గుంటూరు ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబర్చారని ఎస్ఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ వరదారెడ్డి తెలిపారు. అకాడమీ విద్యార్థులు ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులతో సంచలనం సృష్టించారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలిండియా స్థాయిలో వివిధ కేటగిరిలో తమ కళాశాలకు చెందిన ఎం.రవిచంద్రారెడ్డి 8వ ర్యాంకు, వి.నాగ సిద్ధార్థ 13వ ర్యాంకు, పి.సాక్షి 40వ ర్యాంకు, ఎ.అనుశ్రీ 47, భానావత్ సాయి 68, వై.భరణి శంకర్ 90 ర్యాంకులు సాధించి జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగురవేశారన్నారు. పి.తేజస్ ఉద్ధవ్ రెడ్డి గుంటూరు బ్రాంచి నుంచి ఆల్ ఇండియా ఒపెన్ కేటగిరిలో 662 ర్యాంకు సాధించారని తెలిపారు. సంస్థ డిజిఎం రమణ, కోర్ డీన్ అరవింద్, డైరక్టర్ సంతోష్ రెడ్డి, సిఈవో సురేందర్ రెడ్డి, జిఎం. రాజేంద్ర ప్రసాద్, డిజిఎం గోవర్ధన్ రెడ్డి విద్యార్థులను తల్లిదండ్రులను అభినందించి పుష్పగుచ్చాలు అందించారు. విలేకరుల సమావేశంలో జోనల్ ఇన్‌ఛార్జి పూర్ణచంద్రరావు, డీన్‌లు అప్పిరెడ్డి, అశోక్ రెడ్డి, ప్రిన్సిపల్స్ సురేష్, ఉదయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బృందావన్ గార్డెన్స్ కళాశాల ముందు బాణా సంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.